# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 31 ఆగష్టు, 2024.

**కృష్ణా జలాల వివాదంపై వెంటనే అఖిలపక్షం నిర్వహించాలి.**

కృష్ణ జలాల పంపిణీ వివాదం నేపథ్యంలో అఖిల పక్ష సమావేశం జరపాలని, రాష్ట్ర దీర్ఘకాల ప్రయోజనాల రీత్యా అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాల అభిప్రాయాలను తీసుకొని ముందుకు వెళ్లాలని సిపిఎం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. తన స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలుగు ప్రజలకు సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ బుధవారం నాడు చేపట్టిన విచారణలో ఇప్పటికే ఇచ్చిన తీర్పులకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పున:పంపిణీ అంశాన్ని చేపట్టింది. పోలవరం ద్వారా గోదావరి జలాలని కృష్ణా బేసిన్‌కు మళ్లింపు , తెలుగు గంగ ప్రాజెక్టు కేటాయింపుల మొదలు ఇంకా నిర్మించని అమరావతి రాజధాని, అసలు రూపురేఖలే లేని మూడు బ్యారేజీలు వంటి విషయాల పైన కూడా ట్రిబ్యునల్ చర్చించనున్నట్లు 36 అంశాలతో కూడిన జాబితా ప్రకటించింది.

ఈ నేపథ్యంలో కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో చిట్ట చివరన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు కాపాడడానికి రాష్ట్రం లోని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ఉమ్మడి అభిప్రాయానికి రావడం అవసరం. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి